''బాల్యం ఓ శ్వేత పత్రం..య వ్వనం రంగుల కాగితం..వృద్ధాప్యం నలిగిన పుస్తకం..అంటాడోకవి' ముసలితనపు ముంగిటిలో ప్రవేశించిందా..అన్నట్లు కన్పిస్తున్న అక్క ను చూస్తూ అన్నాను.

**కథ**

# అనురాగమయి

''అబ్బ..మాట్లాడితే చాలు..కవిత్వం మె లు పెడతావు..ముందు నా సమస్య గురించి ఆలో చి పరిష్కారం చెప్పరా..'' అసహనంగా అలస గా అంది అక్క.

''అందు గురించేగా నాల్రోజులు సెలవు ట్టి మరీ వచ్చింది..ఊరికే టెన్షన్ ఫీలయిపోకక్కా ''
ఆందోళనగా ఉన్న ఆమె ముఖంలోకి పరిశీల గా చూస్తూ అన్నాను. ఎలా ఉండేది...ఎలా అం పో యింది! ఉత్సాహమే ఊపిరిగా..సాహసమే క పి కగా కదిలిపోయే అక్కేమిటి ఇంత బేల అం పో యింది? ఆలోచనలెక్కువై, సరైన నిద్ర న ట్టుంది...కళ్ళక్రింద నల్లని వలయాలేర్పడ్డాయి.

ఒకప్పుడు ఆత్మవిశ్వాసంతో మెరిసిన ఆ అందమైన కనుదోయిలో ఇప్పుడు దీనత్వం నిండి కనిపిస్తోంది.

''టెన్షన్ లేకుండా ఎలా ఉండగలను కిరణ్? నా పరిస్థితి ఎంత బాధాకరంగా ఉందో నీకెలా అర్థమౌతుంది?'' దిగులుగా చూసింది.

''నాకర్థమైందక్కా..నువ్వతన్ని మరిచిపోలేక తున్నావ్..నీ మనసంతా అతనే నిండి యాడు..అతని గురించి తప్పితే నువ్వు మరే ఇ ఆలోచన చేయడం లేదు..జాతస్య మరణం ధ్రు అన్నారు. ఏదో ఒక సమయంలో..ఏదో రూపంలో ఎవరినైనా మృత్యువు కబళించక నదు..అయినా ఈశ్వర్ పోయి సంవత్సరంపై అయింది..ఇంకా నువ్విలా బాధపడటం చిత్రం వుంది. ఆ పాడలవాటు లేకుండా వుంటే ఇంకొం కాలం బతికి వుండే వాడేమో..'' మత్తు తూలుతూ, ముద్దముద్దగా మాట్లాడుతూ రాత్రి పన్నెండుకో ఇంటికి చేరే ఈశ్వర్ నా కళ్ళల్లో మె లాడు.

★★★

మా చదువులు పూర్తయి, ఉద్యోగాలు సం దించుకునే దాకా తన కష్టాన్ని మాకోసం ధారపో తరువాత పెళ్ళి కూతురైంది అక్క.

అక్కలాగే అతనూ బ్యాంక్‌లో ఆ సరు...అంతకు ముందతని లైఫ్‌లో వున్న ట్రాజె ఏమోకాని..అక్కతో పరిచయం ముప్పై ఐదే ఈశ్వర్‌ని పెళ్ళికి సిద్ధపడేటట్లు చేసింది. ఆ జం మా కన్నుల పండువ చేసింది.

పెళ్ళప్పటికి అక్కకి ముప్పై రెండేళ్ళు. కాని అలా కనిపించేది కాదు. పాతికేళ్ళ పరిపూర్ణ యువతిలా అనిపించేది. చెరగని చిరునవ్వు. నిండైన మాట తీరు...ఆ హుందాతనం ఎదుటివారిని ఇట్టే ఆకట్టుకునేది. ఈశ్వర్‌ది అంత ఆకర్షణీయమైన రూపం కాకపోయినప్పటికీ ఇంటెలిజన్స్..చదువు..హోదా విషయంలో అక్కతో సమస్థాయిలో ఉన్నవాడు. పైగా అక్కంటే ఎంతో అభిమానంగా..గౌరవంగా ఉండేవాడట.

'ఆకాశపందిరిలో నీకు నాకు పెళ్ళంట..' అనే పాట ఆకాశవాణిలో వస్తూంటే తన స్వరం కలిపి పాడుకునే అక్క, అప్పటికే మంచి మంచి జాబ్స్‌లో సెటిలైన మా అన్నదమ్ములం పెళ్ళి గ్రాండ్‌గా జరిపించాలని పట్టుబట్టినా వినకుండా రిజిష్టర్ మ్యారేజ్ చేసుకుంది. అతనికీ ఆర్భాటాలవీ అంతగా ఇష్టం వుండవట! తరువాత మా అన్నయ్యలిద్దరూ అక్క బాటలోనే నడిచి రిజిష్టర్ పెళ్ళిళ్ళే చేసుకున్నారు. ఉద్యోగరీత్యా గుజరాత్‌లో పెద్దన్నయ్య, మధ్యప్రదేశ్‌లో చిన్నన్నయ్య సెటిలయ్యారు.

నేను మాత్రం పుట్టి పెరిగిన ఊళ్ళోనే లెక్చరర్‌గా చేస్తున్నాను. మా ఊరి నుంచి ఏడు గంటలు ప్రయాణం చేస్తే అక్కని చూసి రావచ్చు. సెలవొచ్చి నప్పుడల్లా అమ్మా, నేను వెళ్ళి వారం రోజులుండి వచ్చేవాళ్ళం. నాలాగే ఈశ్వర్‌కి కూడా కవిత్వం అంటే ఇష్టం. అందుకే మా ఇద్దరికీ మంచి సాన్నిహిత్యం ఏర్పడింది. సాహిత్యం గురించి చాలా బాగా మాట్లాడేవాడతను. అక్క ''ఈశ్వర్..ఈశ్వర్!'' అంటూ మాట్లాడుతూంటే, నాకు కూడా బాగా చనువు ఏర్పడటం వల్ల 'ఈశ్వర్' అని సంబోధించడమే అలవాటైపోయింది.

'ఆలోచనామృతం' అంటారు సాహిత్యాన్ని. ఒక శరత్ గురించో..ఒక చలం గురించో అక్క, ఈశ్వర్ విశ్లేషిస్తూంటే, వింటూ ఆలోచిస్తూండే నాకు నిజంగా అమృతాన్ని ఆస్వాదిస్తున్నట్లే వుండేది. అయితే నేనెక్కువగా చదివేది కవిత్వం కనుక ఏ తిలక్ గురించో, శ్రీశ్రీ గురించో, దేవులపల్లి గురించో చర్చ అయితే నేనూ ఉత్సాహపం తంగా మాట్లాడుతుండేవాణ్ణి! ఈశ్వర్‌కి కవిత్వమంటే మక్కువేకాని, అక్క మాత్రం ఈ విషయంలో అంత ఆసక్తి చూపదు. ఏది ఏమైనా వాళ్ళ ఇల్లు నాకెంతో నచ్చిన సరస్వతీ నిలయం.

''ఆ ఉద్యోగం మానేసి ఇక్కడికొచ్చి ఏదన్నా చూసుకోరాదూ..నువ్వుంటే మాకు మంచి సందడిగా ఉంటోంది..'' అనేవాడు ఈశ్వర్.

''బాగానే ఉంది నీ కోరిక. బంగారం లాంటి ఉన్న ఊళ్ళో ఉద్యోగాన్ని వదులుకొని రమ్మంటున్నావ్. పిల్లలకి పాఠాలు చెప్పడంలోని సంతృప్తి మరింకే ప్రొఫెషన్‌లోనూ దొరకదు. చేతనైతే ఇక్కడ మరో లెక్చరర్ పోస్ట్ చూడు. వచ్చి మన దగ్గరే వుంటాడు..'' అని నవ్వేదక్క. నేనంటే చాలా ఎఫెక్షనేట్‌గా ఉంటారిద్దరూ.

వాళ్ళ పెళ్ళైన ఏడాదికి సందీప్ పుట్టాడు మా అక్క పోలికలు పుణికి పుచ్చుకొని. మగపిల్లాడికి తల్లిపోలిక వస్తే అదృష్టవంతుడంటారు. వాడు నిజంగా అదృష్టవంతుడే!

తరువాత సంవత్సరానికి నా పెళ్ళికావడం...ఇద్దరు పాపలకి తండ్రిని కావడం..నా సంసార సంబరంలో పడిపోయి అక్కని ఏ సంవత్సరానికొక్కసారోగాని కలవలేకపోయేవాణ్ణి. తను మాత్రం రెగ్యులర్‌గా ఉత్తరాలు రాస్తూండేది. ఎక్కువగా ఈశ్వర్ సంగతులే వుండేవి వాటిలో.

'లోకంలో ఏ భార్యైనా ఇంతగా భర్తని ప్రేమించగలదా...ఈశ్వర్ ఈజ్ ఎ లక్కీ పర్సన్..' ఆ ఉత్తరాలు చూసినప్పుడల్లా నాకలాగే అన్పించేది!

''ఈశ్వర్ ఈమధ్య ఎంత చక్కని ఆర్టికల్స్ రాస్తున్నాడనుకున్నావ్...రెండు పత్రికల్లో ప్రైజులు కూడా వచ్చాయి..ఆరు కథలు పబ్లిష్ అయ్యాయి. కవితలు కూడా రాయడం మొదలుపెట్టాడు. అన్నీ జాగ్రత్తగా ప్రిజర్వ్ చేసి పెడుతున్నాను. నువ్వు వచ్చినపుడు చదువుతావని...నువ్వెప్పుడొస్తావ్ మరి?..నీతో ఎన్ని విషయాలు మాట్లాడాలో..?'' ఇలా సాగిపోతూండేవి అక్క లేఖలు.

''ఆ బ్యాంక్ ఉద్యోగం..ఈశ్వర్ నామస్మరణం..అదే ప్రపంచం దానికి..'' అని ముసిముసిగా నవ్వుకునేది అమ్మ. అక్క చిన్నప్పటి సంగతులన్నీ చెప్తూంటే నేను, శ్రీమతి, పిల్లలు అమ్మ చుట్టూ చేరి ఆనందంగా, శ్రద్ధగా వింటూండేవాళ్ళం.

★★★

అమ్మకోసారి కొంతకాలం పాటు అక్క దగ్గరికెళ్ళి ఉండాలనిపించింది. వెళ్ళి మూణ్ణెల్లయినా రాకపోయేసరికి పిల్లలు బెంగపెట్టుకున్నారు.

''నాన్నమ్మను తీసుకురా నాన్నా..'' అని రోజుకు నాలుగుసార్లైనా అడుగుతున్నారు.

న్నంరాజు వేణుగోపాల శ్రీనివాసమూర్తి

''మీకు తీరికలేపోతే చెప్పండి..నేనే వెళ్ళి తీసుకొస్తాను''ని బయల్దేరబోయింది శ్రీమతి.

''అమ్మ ఇక మీదట నా దగ్గరే వుంటుంది. చూడాలనిపించినప్పుడు మీరే వచ్చి చూసి వెళ్ళండి..'' అని మా ముగ్గురన్నదమ్ములకూ ఉత్తరాలు రాసిందక్క.

ఇతర రాష్ట్రాలకి వెళ్ళి ఉండటం ఇష్టం లేదు కనుక అమ్మ నా దగ్గరే వుంటుందని ఆనందపడేవాణ్ణి. కాని అక్క అకస్మాత్తుగా ఈ నిర్ణయం తీసుకొనేసరికి నేనేమీ చెప్పలేకపోయాను.

''ఏమైనా గానీ..అత్తయ్య లేకపోతే నాకూ వెలితిగా ఉంది..వెళ్ళి తీసుకురండి..'' అని శ్రీమతి పదే పదే చెప్పడంతో ఆ మరునాడే ప్రయాణమయ్యాను. ఆరోజు ఆదివారం కూడా కావడంతో ఒకరోజు సెలవుకలిసొచ్చింది.

నేను వెళ్ళేసరికి అమ్మ సోఫాలో సందీప్ తల ఒళ్ళో పెట్టుకొని ప్రేమగా నిమురుతూ ఏదో కథ చెప్తూంది. వాడు మధ్య మధ్య ఏవో ప్రశ్నలు వేస్తున్నాడు.

అక్క టేబిల్ దగ్గర కూర్చొని దీక్షగా రాసుకుంటోంది. దగ్గరగా వేసి వున్న తలుపులు తీసుకొని నేను లోపలికి ప్రవేశించినా హాల్లో అంత దూరాన వున్నారేమో నన్నెవరూ గమనించలేదు.

''అక్కా...బావున్నావా?'' అనడంతో తల ఎత్తి పక్కగా ఉన్న నావైపు చూస్తూ సంబరంగా లేచింది అక్క.

ఎగిరిపోబోయేం పేపర్ల మీద నేనే వెయిట్ పెట్టాను.

''ఏరా..ఫోన్ కూడా చేయకుండా వచ్చేశావ్..అందరూ కులాసానా..'' అడిగింది అమ్మ.

''ఆ..ఆ..అందరూ క్షేమమే. నీ గురించే కలవరిస్తున్నారంతా..తీసుకువెళదామని వచ్చాను..''

''రాశాను కదా..అమ్మ ఇక్కడే వుంటుందని..'' అంది అక్క.

''వద్దక్కా..పిల్లలు, నీ మరదలు దిగులు పెట్టుకున్నారు...అంతగా అయితే మళ్ళీ ఎప్పుడైనా వచ్చి ఓ రెణ్ణెల్లు వుంటుంది..'' అన్నాను తన మాటను కాదంటున్నందుకు కొంచెం ఇబ్బందిగా.

''సరే..మీ ఇష్టం..వెళ్ళి కాళ్ళు కడుక్కురా..కాఫీ తెస్తాను...ఒక్క అరగంటలో భోజనం రెడీ చేస్తాను..సందీప్..మామయ్యకి టవలివ్వు..'' అంటూ కిచెన్‌లోకి వెళ్ళిందక్క.

''నేనిక్కడ ఉండటమే మంచిదనిపిస్తోందిరా కిరణ్!'' చిన్నగా, సాలోచనగా అంది అమ్మ.

''ఎందుకమ్మా..అక్కడందరం ఎంత ఇదైపోతున్నామో తెలుసా..'' కంగారుగా అన్నాను.

''కాదురా..అక్కకి ఇప్పుడు నేనుంటే కొంచెం ధైర్యంగా ఉంటుంది..''

ఆశ్చర్యంగా చూశాను. నేను తేరుకొని ఏదో అడగబోయేసరికి కాఫీ కప్పుతో అక్క ప్రత్యక్షమైంది. ఎప్పటిలాగే నవ్వుతూ కన్పిస్తోందామె. ఎంత వెతికినా అధైర్యభావం లీలామాత్రంగానైనా ద్యోతకం కాలేదు. 'అమ్మ ఎందుకలా అందో..?'

''ఏంటక్కా..ఏదో చాలా కాన్‌సెన్‌ట్రేషన్‌తో రాస్తున్నావ్. నువ్వు కూడా ఏమైనా కథలవీ రాసేస్తున్నావేమిటీ..'' ఆప్యాయంగా అడిగాను.


''నేనా..సరే..ఆ బ్యాంక్ పనే ఎక్కువ నాకు. అదేం కాదులే..ఈశ్వర్ కథ ఫెయిర్ చేసి పెడుతున్నాను.'' చిరునవ్వుతో టేబిల్ మీద పేపర్స్ చూస్తూ అంది.

''ఓ..అదా..ఈశ్వర్ సక్సెస్ సీక్రెట్..నీ హేండ్ రైటింగ్‌తో చేరుతుంటాయన్నమాట పత్రికలకి అతని రచనలు..'' అన్నాను ఆనందంగా.

అక్క చేతివ్రాత చాలా అందంగా ఉంటుంది ఆమె మనసులాగా.

''అదేం కాదులేరా..ఎప్పుడన్నా కాస్త తీరినప్పుడు రాసి పెడుతూంటాను..చాలావరకు తనే రాసుకుంటాడు..ఈమధ్య అభిమానులు..చర్చలు..బొత్తిగా బిజీ అయిపోయాడు. ఫ్రెండ్స్ సర్కిల్ బాగా పెరిగింది'' అంటూంటే ఆ కళ్ళల్లో రవ్వంత బాధ తొంగి చూసింది.

అంతలోనే ఉత్సాహంగా మాట్లాడుతూ నాకు



భోజనం వడ్డించింది. ఈశ్వర్ కొత్త రచనల గ ంచి విన్పిస్తూ సడన్‌గా అంది ''ఈశ్వర్ చాలా ఆ ృత మైన మనిషిరా..ఆ ఆలోచనలు...ఆ అపురూ ైన మాటల పొందిక..ఒక్కొక్కసారి నాకన్ని ్ాం టుంది. నేనతనికి తగిన భార్యనేనా అ ..'' అదోలా నవ్వుతూ అక్క అన్న మాటల్లో ్యక్త వేదన గోచరించింది.

''అలా ఎందుకనుకుంటావ్..సీ ంటి థింకర్..ప్రేమించే మనిషి భార్యగా దొ టం అతని అదృష్టం..రియల్లీ ఐయామ్ ప్రౌడా మై సిస్టర్..ఈశ్వర్ ఆరాధనలో నిన్ను నువ్వు పో ట్టు కుంటున్నావేమోనని నాకు..'' తరువాత ఏమ నాలో తోచలేదు నాకు.

''బాధగా ఉందా కిరణ్..లేదురా..పోగ ్కో వడం లేదు..పొందుతున్నాను, అనిర్వచనీం మైన ఆనందాన్ని పొందుతున్నాను'' అంటూంటే ఆమె గొంతు గద్గదికమైంది. కళ్ళల్లో నీరు చిప్పిల్లి .

''అక్కా..నువ్వెందుకో వర్రీ అవుతున్నా .నా దగ్గర కూడా దాచిపెట్టే విషయమా?..చెప్ప ?'' మృదువుగా, బాధగా అడిగాను.

''చెప్పటానికేముంది కిరణ్..ఇవి ఆ ంద భాష్పాలనుకో..ఐయామ్ ఆల్‌రైట్..నేను ంతో షంగానే ఉన్నాను'' అంది అంతలోనే ంతో ఈజీగా..ప్రశాంతంగా!

ఈశ్వర్ రచనలు పబ్లిష్ అయిన వివిధ ార, మాసపత్రికలు తెచ్చి టేబిల్‌మీద పెట్టి ''కాసే రెస్ట్ తీసుకొని ప్రయాణపు బడలిక తీరాక చదు ువు గానిలే..మేడమీది గదిలో ఓ నిద్ర తీసి ..'' అంది.

ఆ పుస్తకాలన్నీ ఓ బ్యాగ్‌లో పెట్టుకుని ూ మ్‌కి తీసుకు వెళ్ళాను. కిటికీలోంచి చల్ల గాలి వీస్తూంటే, హాయిగా ఓ గంటసేపు నిద్రపో లేచి ఒక్కొక్క పత్రిక తిరగవేయసాగాను. ిలో కొన్ని ఇదివరలో చూసినవే...మిగిలినవి ఇ ుడు చదివాను.

పేదరికం..ఆకలి చావులు..ప్రేమ..పెళ .అవ గాహనా రాహిత్యం వల్ల దంపతులు డిపో వడం..నక్సలిజం...రాజకీయాలు..అభాగ్యుల వ్యథలు, గాథలు..తాత్వికత..ఎక్కడా సహజత్వం దెబ్బతినకుండా సాగిన కథనం..వైవిధ్యంతో కూడిన ఆ ఇతివృత్తాలు నాకెంతో నచ్చాయి.

వ్యాసాలు..కవితలు కూడా చదివి 'ఇక క్రిందకు వెళదాం..' అనుకుంటూంటే అక్కే వచ్చింది పకోడీల ప్లేట్‌తో.

ఈశ్వర్ రచనల గురించి నా ప్రశంసతో కూడిన అభిప్రాయం చెప్తూంటే తన కళ్ళు ఆనందంతో మెరిసాయి.

''ఎన్నింటికి వస్తాడు ఈశ్వర్..ఎప్పుడెప్పుడు కంగ్రాచ్యులేట్ చేద్దామా అని వుంది..'' అన్నాను ఆరాటంగా.

''ఎక్కడో రైటర్స్ కాన్ఫరెన్స్ అన్నాడు..వచ్చేసరికి బాగా ఆలస్యం కావొచ్చు..మనం ఏదన్నా సినిమాకి వెళ్ళి వద్దాం..లేచి రెడీ అవ్వు..'' అంది సందడిగా.

గలగల పారే సెలయేరులా దారిలో ఎన్నెన్ని కబుర్లు చెప్పిందో తను...ఆ మాటలలో ముప్పాతిక భాగం ఈశ్వర్ గురించి..అతని రచనల గురించే..!

చూసింది పాత సినిమా కావడంతో ఇంటికి వచ్చేసరికి పది దాటింది. సందీప్, అమ్మ భోజనం చేసి నిద్ర కూడా పోయారు. తలుపు తీసి, ''ఏమిట్రా..చాలా పెద్ద సినిమాలా వుంది..'' అని మళ్ళీ నిద్రకు సిద్ధపడిందమ్మ.

భోజనం చేశాక నాకు పడక పై రూమ్‌లో అరేంజ్ చేసిందక్క. నిద్ర ఇప్పుడప్పుడే పట్టేట్టు లేదని మాగజైన్స్ తిరగేస్తున్నాను.

పన్నెండు దాటుతూండగా..నిద్రపోవడానికి ప్రయత్నిస్తూన్న నేను కాలింగ్‌బెల్ మోతతో లేచి కూర్చున్నాను. పై నుంచి అంతా కన్పిస్తోంది నాకు.

''సారీ డి..య..ర్.. నేను తాగాను..'' ముద్ద ముద్దగా మాట్లాడుతూ తూలి అక్కమీద పడబోయాడు ఈశ్వర్. వెంట వచ్చినతను కారు డ్రైవర్ కాబోలు ''జాగ్రత్త మేడమ్..డోస్ ఎక్కువైనట్టుంది..'' అని వెళ్ళాడు నవ్వుకుంటూ.

''జీవితానికి అర్థమే లేదు...జీవితమంటే ఒక పెద్ద నిస్పృహ..నిస్..నిస్సారమైన మానసిక స్థితిని అధిగమించేందుకు రాస్తారట రచయితలు..నేనూ అందుకే రాస్తున్నాను..రాస్తున్నాను...తాగుతున్నాను.''

''జీవితం చాలా అర్థవంతమైంది. జీవితం ఒక అద్భుతశక్తి మనకిచ్చిన వరం లాంటిది..మనం చూసే దృష్టిని బట్టి ఉంటుందది..నీలో ఎందుకింత డిప్రెషన్ చోటు చేసుకుంటుందో నాకర్థం కావడం లేదు..నువ్వేమైపోతున్నావో నీకు తెలుస్తోందా అసలు..'' భుజాల చుట్టూ చేతులు వేసి జాగ్రత్తగా అతన్ని నడిపిస్తూ అంటోంది అక్క.

కొంత అర్థమయ్యీ..కొంత అర్థంకాక, కొంత స్పష్టంగా..మరికొంత అస్పష్టంగా సాగిపోతున్నాయి ఈశ్వర్ మాటలు.


''నువ్వు చెప్పాలనుకున్నది రేపు ఉదయం లేచాక చెబుదువుగాని..ఈ నాలుగు ముద్దలూ తినేసి వెళ్ళి పడుకో..''

ముద్దలు కలిపి మరీ తినిపిస్తున్నట్లుంది పాపం అక్క..! అక్క మీద జాలి..ఈశ్వర్ మీద కోపం పెల్లుబుకుతున్నాయి నాలో.. నాకా తరువాత నిద్ర పట్టలేదు. ఇదంతా చెప్పడానికి అభిమానపడుతోం దిగాని..లోలోపలే ఎంత కుమిలిపోతూందో అక్క! ఎందుకిలా తయారయ్యావ్ ఈశ్వర్..నిన్నెంత గానో ప్రేమిస్తోన్న ఆ సుకుమార హృదయాన్నెందుకింత క్షోభ పెడుతున్నావ్?

''రాత్రి చూశావుగా..తాగితే నిస్పృహ..తాగక పోతే వేదాంతం...ఇంచుమించు రోజూ అదే వరస..తనలో తనే దిగులుపడుతూంది కాని పల్లెత్తుమాట తను అనదు...ఇతరుల్ని అననివ్వదు..నువ్వూ పొరపాటున కూడా దాని ఎదుట అతన్ని ఏమీ అనకు..'' అని ఆ ఉదయం అమ్మ చెప్పటంతో ఇక నేనా విషయం ఎత్తకుండానే మధ్యాహ్నం భోజనం చేసి మా ఊరు బయల్దేరాను. ఈశ్వర్ మామూలుగానే మాట్లాడటానికి ప్రయత్నించాడు కాని, నేనే ముక్తసరిగా నాలుగు మాటలు మాట్లాడి వచ్చేసాను. బాల్యం నుండీ తాగుబోతులంటే నాకసహ్యం.

తరువాత ఒక సంవత్సరకాలం మా మధ్య నిశ్శబ్దంగా గడిచిపోయింది. పెద్దతనం వల్ల అమ్మ ఆరోగ్యం అంతంతమాత్రంగా ఉండటంతో చివరి రోజుల్లో వాడి దగ్గరుండాలని ఉందమ్మా- అనడంతో అక్క అమ్మని తీసుకొచ్చి నా దగ్గర దింపి వెళ్ళింది. ''ఎలా ఉన్నావక్కా...'' అంటే ''నాకేంరా..బాగానే ఉన్నాను..'' అంటూ ఎప్పటిలాగే మాట్లాడింది కాని..అక్కని చూస్తుంటే నాలో అంతర్లీనంగా ఏదో బాధ.

అమ్మ పోయినప్పుడు నేను ఏడుస్తూంటే ఈశ్వర్ నాతల మీద చేయివేసి ''ఇటీజ్ నాట్ ఎ వండర్ ఇఫ్ ఎ మేన్ డైస్..ఇటీజ్ ఓన్లీ వండర్ ఆఫ్ హి ఆర్ షి ఈజ్ లివింగ్- ఈ ప్రకృతిలో శాశ్వతత్వం దేనికీ లేదు. అంతా నిత్య పరిణామ శీలం...జాయతే..అస్తి..వర్ధతే..పరిణమతే..అపక్షీయతే..వినశ్యతే..పుటటం... ఉండటం..పెరగటం..మార్పు చెందటం..క్షీణించటం..నశించటం..ఇవి ప్రకృతిలో జీవుడికుండే షడ్భావ వికారాలు.



జీర్ణమైన శరీరాన్ని విడిచిపెట్టి కర్మానుసారం ...రో శరీరాన్ని పొందుతుంది ఆత్మ..'' అంటూ ...త్వి కంగా మాట్లాడుతూ నన్ను ఓదార్చడానికి ...య త్నించాడు. ఆ మాటలు నామీద ఎంతో ...ంత ప్రభావాన్ని చూపాయనే చెప్పాలి. అన్నం...లు కూడా ఈశ్వర్ ఫిలసాఫికల్ నాలెడ్జ్‌కి అబ్బుర...పో యేవాళ్ళు. ఆ పది, పన్నెండు రోజులలో మే... తెలి యని విషయాలెన్నో నేర్చుకున్నాం ఈశ్వర్ ...ండి. అప్పటి నుంచే అతనంటే ఏమిటో బాగా అర్థ...ంది నాకు.

''చంద్రునికో మచ్చలా ఆ ఒక్క ...రల వాటు..అది కూడా లేకపోతే ఎంత బా...ండే వాడు...'' శుష్కించుకుపోతున్న ఆ శ...న్ని చూస్తూ అన్నానో రోజు అక్కతో.

''విశేష జ్ఞానం వల్ల అతనిలో చాలా వి...గాల పట్ల ఉపేక్షాభావం ఏర్పడింది..రా...ను రాయడం కూడా తగ్గిపోతోంది..అతను ...గందే ఈమాత్రం కూడా ఉండలేనంటున్నాడు...'' నీళ్ళు నిండిన కళ్ళతో చెప్పింది అక్క.

''చిత్రమైన మనిషి! పోనీ నేను చెప్పి చ...మం టావా..ఏమన్నా మార్పు వస్తుందేమో..'' ...శగా అడిగాను.

''వద్దురా..వ్యర్థ ప్రయత్నం..నేను చా...సార్లు ప్రయత్నించి భంగపడ్డాను..'' నిరాశగా అ...

ఉద్యోగం 'బోర్' కొట్టిందంటూ యా...ళ్ళకే వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నాడు. ...క్కకి ఇష్టం లేదు కాని ఈశ్వర్ ఇష్టాన్ని కాద...లేకపో యింది. నాలుగైదేళ్ళు తీర్థయాత్రల పే... దేశ సంచారం చేసివచ్చాడు. కొన్ని చోట్లకి సె... దొరి కితే అక్క కూడా అతనితో వెళ్ళి వస్తూండే...

తాత్విక దృక్పథంతో ఈశ్వర్ రాసిన ...వలలు రెండు ధారావాహికంగా పాపులర్ మా...స్‌లో వస్తున్నాయి ఇప్పుడు. తను డిక్టేట్ చేస్తూ... అక్క రాసి పెడుతోందట! ఇప్పుడు ఈశ్వర్ ...గుడల వాటు కాస్త తగ్గిందని రాసిందక్క! ...ందీప్ ఎం.సి.ఎ., ఫైనల్ ఇయర్‌లో ఉండగా ...గిందా సంఘటన.

ఈశ్వర్ ఆరోజు అర్ధరాత్రి దాకా అక...కి ఏదో డిక్టేట్ చేస్తూనే ఉన్నాడుట. తరువాత అలసటగా ''ఇవ్వాల్టికిది చాలు..మళ్ళీ రేపు రాసుకుందాం..'' అని నిద్రలోకి జారుకున్న మనిషి మళ్ళీ ఇక లేవ లేదు. నిద్రలోనే మరణం! ఒక రకంగా అది సుఖమరణమే..కాని అరవై ఏళ్ళయినా నిండకుండానే ఈశ్వర్ అక్కని అలా వదిలిపెట్టి వెళ్ళి పోవడం నాకు చాలా దుఃఖాన్ని కలి గించింది. పొగిలి పొగిలి ఏడవకపో యినా అక్క కళ్ళలో కన్పించిన తీవ్ర నైరాశ్య భావన నన్ను విచలితుణ్ణి చేసింది. నాలుగైదు రోజుల తరువాతగాని నోరు విప్పి మాట్లాడలేదామె.

''నాకు లోకమంతా శూన్యంగా కన్పి స్తోంది..నా ఆనందం..ఆశ..ఆరాటం అన్నీ ఈశ్వర తోనే వెళ్ళిపోయాయిరా..నాకిక బ్రతకాలని లేదు..నా బ్రతుకుకి ప్రయోజనం లేదురా..ఇక ప్రయోజనం లేదు..నేను నా ఈశ్వర్ దగ్గరికి వెళ్ళి పోతాను..'' అంటూ హృదయవిదారకరంగా ఏడు స్తున్న అక్కని ఎలా ఓదార్చాలో నాకర్థం కాలేదు. చిన్నవాడైనా సందీప్ తనను తాను కంట్రోల్ చేసు కుంటూ తల్లిని ఓదార్చసాగాడు.

కాలగతిలో మరో సంవత్సరం గడిచిపోయింది.

సందీప్ ఎం.సి.ఎ., డిస్టింక్షన్‌లో పాసై..ఏదో కంపెనీలో చేరి, ఆ కంపెనీ తరపున అమెరికాలో జాబ్ సంపాదించాడు.

''కిరణ్! వాడు నాల్రోజులకోసారి ఫోన్ చేస్తు న్నాడు. 'మమ్మీ..మీ అందరినీ విడిచిపెట్టి ఇంత దూరంలో నేనొక్కణ్ణీ ఉండలేకపోతు న్నాను...ఉద్యోగం మానేసి వచ్చేయి మమ్మీ!' అంటూ ఒకటే ఏడుపు పసి పిల్లాడిలా..ఈశ్వర్ స్మృతులలో జీవిస్తున్న నాకు ఈ ఇంటిని విడిచి పెట్టి ఎక్కడికీ వెళ్ళాలనిపించడం లేదు..సందీప్‌నెలా కన్విన్స్ చేయాలో తోచడం లేదు..నువ్వొకసారి వచ్చివెళ్ళురా..ఒక్కసారిగా ఎంతో వయసు మీద పడ్డట్టుగా ఉంది నా పరిస్థితి..నీతో డిస్కస్ చేసి గాని, నేనే నిర్ణయమూ తీసుకోలేను..'' అంటూ అక్క ఫోన్ చేయడంతో నేనిప్పుడిలా రావలసి వచ్చింది.

ఇంకో రెండేళ్ళు సర్వీసుంది అక్కకి. రిటైర్ కాగానే నా దగ్గరికి తీసుకువెళ్ళాలని అనుకున్నాను. కానీ సందీప్ హోమ్ సిక్‌నెస్ ఫీలై ఈ రెండేళ్ళు కూడా అక్కని ఉద్యోగం చేయనిచ్చేటట్లు లేడు. ''మమ్మీని ఎలాగైనా ఒప్పించి ఇక్కడికి పంపించేయి మామయ్యా..దేశం కాని దేశంలో ఈ లోన్లీనెస్ నేను తట్టుకోలేకపోతున్నాను'' అంటూ తన దిగు లను వ్యక్తం చేస్తూ దీర్ఘంగా రెండుత్తరాలు కూడా రాశాడు ఈ ఆర్నెలల్లో.

''అక్కా..నీకు కూడా కాస్త మార్పుగా ఉంటుంది..ఇక్కడుంటే ఈశ్వర్ జ్ఞాపకాలతో నువ్విలాగే కృంగిపోతూంటావు..పిల్లవాడి భవిష్యత్ ముఖ్యం కదా..పోనీవాడు చెప్పినట్లే..?''

''వద్దురా..నన్నీ జ్ఞాపకాలతో ఇలాగే..ఇక్కడే రాలిపోనీ...నాకదే సంతృప్తి..'' అంది స్థిరంగా అక్క.

''అయితే ఇక ఒక్కటే మార్గం. ఇక్కడే జాబ్ చేసుకుంటాడు..అమెరికాకి వీడ్కోలు చెప్పి వచ్చే యమని ఫోన్ చేద్దాం..'' అన్నాను ఇక సమస్య పరి ష్కారమయిపోయినట్లే నన్నంత రిలీఫ్‌తో.

అక్క మౌనంగా ఆలోచిస్తూండిపోయింది. కాసేపటికి ప్రశాంతంగా అంది- ''నీ పెద్దకూతురు జీవన అభిప్రాయం కనుక్కో..దానికిష్టమైతే సందీ ప్‌ని పిలిపించి పెళ్ళి చేసి పంపిద్దాం..''

సంభ్రమంగా చూశాను.

అమెరికాలోని కొన్ని విశ్వవిద్యాలయాల్లో సైకి యాట్రిస్టులు చేసిన పరిశోధనల వల్ల ఆడవాళ్ళ మెదడు మగవాళ్ళ మెదడుకంటే పరిమాణంలో చిన్నదైనా, బరువు తక్కువైనా ఆలోచనల విష యంలో పాదరసం లాంటిదనీ, నిత్య నూతనమైన ఆలోచనలను సృష్టించగలదనీ...ఏవిధంగా కూడా స్త్రీల మెదడుతో పురుషుల మెదడు సాటిరాదని చెప్పే వివరాలు అనేకం వెల్లడించారని ఈమధ్య ఏదో పత్రికలో చదివాను. అది ఎంత నిజమో నాకిప్పుడు అనుభవమైంది. అక్క షార్ప్ డెసిషన్‌తో..!

ఇంటికి వెళ్ళగానే మా అమ్మాయి ఇష్టాన్ని తెలు సుకొని, ఫోన్‌లో దాని సన్నాయి స్వరాన్ని వినిపింప చేశాను అక్కకి.

సందీప్ ఈ విషయం విని ''మై మమ్మీ ఈజ్ ఎన్ ఇంటెలిజెంట్ లేడీ..ఐ లైక్ హర్ సెలెక్షన్..ఫోన్ జీవ నకివ్వు మామయ్యా..మాట్లాడాలనుంది..'' అన్నాడు ఆనందంగా.

ఆ మరు సంవత్సరం పెళ్ళి రంగ రంగ వైభవంగా జరిపించి వాళ్ళని అమెరికా పంపించాం.

రిటైరయిన తరువాత అక్క విశాలమైన ఇల్లు 'ఈశ్వర్ గ్రంథాలయం'గా రూపుదిద్దుకుంది. మేడ మీద రూమ్‌లో తనుంటూ, క్రింద ఉన్న నాలుగు గదులలో ప్రముఖ రచయితలకు సంబం ధించిన వివిధ పుస్తకాలను అందంగా అమర్చింది. ఒక ప్రత్యేకమైన అద్దాల రేక్‌లో ఈశ్వర్ లామినేటెడ్ ఫొటో తగి లించి, అతని రచనల్నీ పొందికగా ఏర్పాటు చేసింది.

వచ్చే పోయే రీడర్స్‌తో కళకళలా డుతోంది ఈశ్వర్ గ్రంథాలయం!

ఇప్పుడిప్పుడే మళ్ళీ క్రొత్త ఉత్సా హమేదో ఊపిరి పోసుకుంటున్నట్లు తిరుగుతూ కన్పిస్తున్న అక్కని చూస్తుంటే నాకు తృప్తిగా..సంతో షంగా అన్పించింది. ★

